క్లుప్తంగా

నగదు పొదుపుపై అవగాహన అవసరం

మోత్కూరు : విద్యార్థులు బాల్యం నుంచే నగదు పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తీపి రెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో భవిత బాలల బ్యాంకును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థి బండారు రోహిత్‌కు మొదటి ఖాతాను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.అరవింద రాయుడు, టి.అంజయ్య, ఈ.రాంప్రసాద్, వెంకటాచారి, రామ్‌రెడ్డి, బత్తిని రామకృష్ణారెడ్డి, జె.రవి, బ్యాంక్ ఇన్‌చార్జ్ టి.ఉప్పలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత



విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మోత్కూరు : మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సైకిళ్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ బొడ్డుగూడెం గ్రామం నుంచి పాఠశాల హైస్కూల్‌కు రావడం కోసం విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి సైకిళ్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మిర్యాల దామోదర్, టీఎస్ ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్

బొమ్మలరామారం : యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎనగండ్ల సుధాకర్‌ను నియమిస్తూ మంగళవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి మంగళవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ కళా వేదిక జిల్లా, మండల అధ్యక్షుల ఎన్నిక

మోత్కూరు : తెలంగాణ కళా వేదిక జిల్లా అధ్యక్షుడిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన చింత గణేష్, మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కలిమెల నర్సయ్యను నియమిస్తూ తెలంగాణ కళా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్‌కుమార్ మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా తిరుమలేష్



రాజాపేట : బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సట్టు తిరుమలేష్‌ను నియమిస్తూ మంగళవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించి అభినందించారు.

ఆంజనేయ స్వామి ఆలయానికి మకర తోరణం బహూకరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్ ఆంజనేయ స్వామి దేవాలయానికి మంగళవారం మున్సిపల్ కేంద్రానికి చెందిన కాయితాల శ్రీదేవి, అంజిరెడ్డి దంపతులు, వారి కుమారుడు రాజసింహారెడ్డిలు రూ.1.50 లక్షల విలువైన వెండి మకర తోరణాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో దాతలు కాయితాల శ్రీదేవి, అంజిరెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహా రెడ్డి, భక్తులు కాయితాల నర్సిరెడ్డి, కె.శంకర్‌రెడ్డి, విజయ, లక్ష్మి, ఆలయ అర్చకులు సూరిబాబు శర్మ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్‌లో మంగళవారం ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. మున్సిపల్ ప్లానర్ జి. సాయి ప్రశాంత్ మంగళవారం ఉదయం 10 గంటలకు భువనగిరి పట్టణంలోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలో గల తన కార్యాలయానికి బైక్‌పై వెళ్లి బైక్‌ను ఆఫీస్ పక్కన పార్కింగ్ చేశాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటికి వెళ్లాలని బైక్ వద్దకు వెళ్లి చూడగా కనిపించకపోవడంతో భువనగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చెక్కు బౌన్స్ కేసులో మహిళకు జైలుశిక్ష

భువనగిరి క్రైం: చెక్ బౌన్స్ కేసులో మహిళకు ఏడాది జైలుశిక్ష విధిస్తూ భువనగిరి కోర్టు అడిషనల్ జడ్జి మంగళవారం తీర్పు వెలువరించారు. భువనగిరి మండలంలోని నందనం గ్రామానికి చెందిన రావి సురేష్‌రెడ్డి భువనగిరి టౌన్‌లో నివాసముంటున్న బొడ్డు శ్రీలక్ష్మికి రూ.10 లక్షలు అప్పుగా ఇచ్చాడు. బదులుగా ఆమె వద్ద నుంచి చెక్ తీసుకున్నాడు. డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతో చెక్ బ్యాంకులో వేయగా అది బౌన్స్ అయ్యింది. దీంతో కోర్టులో దావా వేయగా.. బొడ్డు శ్రీలక్ష్మికి ఏడాది జైలుశిక్ష, రూ.5000 జరిమానా విధిస్తూ భువనగిరి కోర్టు అడిషనల్ జడ్జి కవిత తీర్పు వెలువరించారు.

కూరగాయల ధరలు కుతకుత

- భువనగిరి రైతుబజార్‌లో అధిక ధరలకు కూరగాయల విక్రయం
- బోయిన్‌పల్లి మార్కెట్ నిర్ణయించిన ధర కంటే అత్యధికంగా అమ్మకం
- ప్రత్యేకాధికారి లేకపోవడంతో కింది స్థాయి అధికారులదే హవా



భువనగిరి రైతుబజార్



ఈ నెల 7న భువనగిరి రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన ధరల పట్టిక

భువనగిరిటౌన్: భువనగిరిలోని రైతు బజార్‌లో కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి మార్కెట్‌లో కూరగాయల ధరలు తగ్గినా ఇక్కడి రైతుబజార్‌లో మాత్రం తగ్గించడం లేదని విమర్శలు వస్తున్నాయి. రైతు బజార్‌లో కిలో ఎంత చొప్పున అమ్మకాలు చేపట్టాలనేది బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లోనే నిర్ణయించి అక్కడి కార్యదర్శి ప్రతి రోజు ధరలు వివరాలు చెబుతారు. కానీ దీనికి విరుద్ధంగా భువనగిరి రైతు బజార్‌లో కేజీకి రూ.7 నుంచి రూ.10 వరకు అదనంగా విక్రయిస్తున్నారు. గత వేసవిలో బోయిన్‌పల్లి మార్కెట్‌లో కూరగాయలకు అధిక ధరలు ఉన్నాయని అందుకే ఇక్కడ రేట్లు కూడా అధికంగా ఉన్నాయని చెప్పారు. కానీ బోయిన్‌పల్లి మార్కెట్‌లో కూరగాయల ధరలు తగ్గినా ఇక్కడి రైతు బజార్‌లో మాత్రం తగ్గించడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడం, కింది స్థాయి ఉద్యోగుల చేతివాటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

	బోయిన్‌పల్లి మార్కెట్‌లో కూరగాయలకు నిర్ధారించిన ధర	రైతు బజార్‌లో విక్రయిస్తున్న ధర (కేజీ)
టమాట	రూ.43	రూ.54
వంకాయ	రూ.35	రూ.40
కాకరకాయ	రూ.45	రూ.50
బీరకాయ	రూ.28	రూ.38
పచ్చిమిర్చి	రూ.70	రూ.76
బిన్నీస్	రూ.65	రూ.90
దొండకాయ	రూ.28	రూ.34
క్యాబేజీ	రూ.33	రూ.40
ఆలుగడ్డ	రూ.39	రూ.44
గోకరకాయ	రూ.45	రూ.54
దోసకాయ	రూ.25	రూ.30
క్యారెట్	రూ.35	రూ.42
బీట్‌రూట్	రూ.21	రూ.26
క్యాప్సికం	రూ.70	రూ.76

ఆందోళనకు దిగిన మహిళ..

భువనగిరి రైతు బజార్‌లో కూరగాయలు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని ఓ మహిళ మంగళవారం ఆందోళన చేసింది. రైతు బజార్ ఇన్‌చార్జ్ ఎస్టేట్ అధికారితో వాగ్వాదానికి దిగింది. ఎలక్ట్రానిక్ తూకం మిషన్ వాడడం లేదని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొంది. దీంతో రైతు బజార్ అధికారులు మధ్యాహ్నం వరకు బోర్డుపై ఉన్న అధిక ధరల పట్టికను చెరిపేసి బోయిన్‌పల్లి మార్కెట్‌లో నిర్ధారించిన రేట్లను రాశారు.

ధరలు అధికంగా ఉన్నాయి



భువనగిరి రైతు బజార్‌లో కూరగాయలు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. టమాట ధర తగ్గడం లేదు. హైదరాబాద్‌లో తగ్గినా ఇక్కడ మాత్రం రేట్లు తగ్గించడం లేదు. ధరల నియంత్రణ చర్యలు చేపట్టాలి.

– శ్రీకాంత్, వినియోగదారులు

రైతుల డిమాండ్ మేర కు ధరలు

భువనగిరి రైతు బజార్‌లో కూరగాయల ధరలను వాటిని పండించిన రైతుల డిమాండ్ మేరకు మాత్రమే నిర్ణయిస్తున్నాం. ప్రస్తుతం వర్షాభావం వల్ల కూరగాయలు సాగు చేయలేదు. దీంతో తక్కువ సంఖ్యలో కూరగాయలు వస్తున్నాయి.

– సాయికిశోర్, రైతు బజార్ ఇన్‌చార్జ్

ఇంద్రియాలకు ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి ఎట్టకేలకు మంగళవారం ఆర్టీసీ బస్సు వచ్చింది. కరోనా సమయంలో నిలిచిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని ఇటీవల పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి నిలిచిన బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని ఆదేశించడంతో మంగళవారం ఇంద్రియాల గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి ఆధ్వర్యంలో బస్సుకు పూజలు నిర్వహించి రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు సౌకర్యం కల్పించినందుకు ప్రజల తరపున ఎమ్మెల్యేకు, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాసుల బాలరాజు, నారాయణ, నర్సింహ, రఘు, రాజారాం, లక్ష్మయ్య, వీరయ్య, సిద్దప్ప, అనిల్, మణి, చంద్రయ్య, ధనుంజయ్య, మహేందర్, తిరుమలేశ్, వంశీ, సుధాకర్, ఎల్లయ్య, బుచ్చయ్య, రాగయ్యనాయక్, శంకరయ్య, నవీన్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకోవడానికే 'మన వార్డుకు- మన చైర్మన్'



భువనగిరిటౌన్ : వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికే 'మన వార్డుకు – మన చైర్మన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. 'మన వార్డుకు-మన చైర్మన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 1వ వార్డులోఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు పట్టణంలోని వార్డుల్లో ప్రణాళిక ప్రకారం పర్యటిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత గౌరవ వార్డు సభ్యులు, అధికారులు, సిబ్బందితో వార్డు పర్యటన చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, కుషంగల ఎల్లమ్మ రాజు, నాజియ జహంగీర్ పాల్గొన్నారు.

అట్రాసిటి కేసుపై విచారణ

అడ్డగూడూరు: మండలం కేంద్రంలో మంగళవారం అట్రాసిటి కేసుపై భువనగిరి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి విచారణ చేపట్టారు. మండల పరిధిలోని లక్ష్మిదేవికాల్వ గ్రామానికి చెందిన నారగోని అంజయ్య తనను కులం పేరుతో దూషించాడని అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన బాలెంల విద్యాసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అంజయ్యపై పోలీసులు అట్రాసిటి కేసు నమోదు చేయగా.. మంగళవారం ఏసీపీ రవికిరణ్‌రెడ్డి మండల కేంద్రంలో విచారణ చేపట్టారు. బాధితుడు బాలెంల విద్యాసాగర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్ఐ నాగరాజు ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం



భువనగిరి : వివేకానంద విగ్రహం ఎదుట ఏబీవీపీ జెండా ఆవిష్కరిస్తున్న దీపిక

భువనగిరి : విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ నిరంతర పోరాటం చేస్తుందని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు జూపల్లి దీపిక అన్నారు. మంగళవారం పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డీ విభాగ్ కన్వీనర్ సామల సాయికుమార్, సంజన, శివ, సాయి, పవన్, భాను, భరత్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలేరు బస్టాండ్ నుంచి రైల్వేగేటు చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోతు సాయిరాం, శీర్ష సాయి, దీపక్, లవన్, వర్ధన్, భరత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాడాలి

రామన్నపేట: విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ నాయకులు పోరాడాలని బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాలలో అదనపు తరగతిగదులు, ప్రహరీగోడ నిర్మాణ పనులు పూర్తి చేయించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండలకన్వీనర్ మిర్యాల శివాజీ, యశ్వంత్, నరేష్, యశ్వంత్, కోటి, నవీన్, జి.సురేష్, లోకేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అరవిందో జూనియర్ కళాశాలలో ఏబీవీపీ నగర కార్యదర్శి దూసరి శివసాయి ఆధ్వర్యంలో ఏబీవీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శివసాయి, బుసిరెడ్డి మధు, పెండెం సంతోష్, గట్టు పవన్, కొయ్యడ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి



వలిగొండ : గుంతలమయంగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ : మండలంలోని వెల్వర్తి నుంచి ఆరూర్ గ్రామం వరకు గల ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం వెల్వర్తి గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, కల్యాకరి ముత్యాలు,కల్యాకరి వాసు, కిష్టయ్య, ఎడవెల్లి పాపయ్య, నరసింహ,యాదయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల నుంచి వేములకొండ స్టేజీ వరకు గల బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు. మంగళవారం పల్లెర్ల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రచ్చ గోవర్ధన్, స్వామి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, యాదిరెడ్డి, రోషిరెడ్డి, లోడి గోపాల్, నరసింహ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా చేయాలి

రామన్నపేట: రామన్నపేట పట్టణంలో తాగునీటి సరఫరాను మెరుగు పరచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెంటయ్య, నరేందర్, నాగేష్, హన్మంత్, బాలరాజు, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, భూపాల్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో వసతులు కల్పించాలి

బీబీనగర్ : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ కోరారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో కాలనీని సందర్శించి మాట్లాడారు. ఆయన వెంట శ్రీరాములు, ఎల్లమ్మ, కొమురయ్య తదితరులు ఉన్నారు.

మోటకొండూర్: మండలంలోని ఆరేగూడెం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు డిమాండ్ చేశారు. మంగళవారం ఆరెగూడెం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లూరి సుధాకర్, కొల్లూరి నగేష్, రవి, నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు'

రాజాపేట : కాంగ్రెస్ పాలనలో రైతులు కష్టాలు పడుతున్నారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, భాస్కర్‌గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ధర్మారెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సింహులు, జశ్వంత్, ధర్మేందర్ సింగ్, కరీమ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు పెంచి మెగా డీఎస్సీ వేయాలి

చౌటుప్పల్ : ఉపాధ్యాయ పోస్టులను పెంచి మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ మంగళవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ, గ్రూప్–2 పరీక్షలకు మధ్య గడువు ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడంతో అభ్యర్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రత్నం శ్రీకాంత్, మండల సభ్యుడు సుక్క శ్రీకాంత్ పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ ఖాజా అజీముద్దీన్, దిడ్డి కాడి భగత్, పంగరెక్క స్వామి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, నాయకులు చేన్న మహేష్, కుశంగల రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర

చౌటుప్పల్ : గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందన్న సాకుతో గొర్రెల పంపిణీ పథకాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతుందని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు 8న చౌటుప్పల్ డివిజన్ స్థాయిలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో నాయకులు కొండె శ్రీశైలం, బీమనగోని బాలరాజు, గడగోటి జంగయ్య, గుణమోని అయిలయ్య, యాదయ్య, బీరప్ప, చలమందరాజు, మల్లయ్య, నర్సింహ, రాములు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు

చౌటుప్పల్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, కార్యదర్శులు ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి, చినుకని మల్లేష్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, భిక్షమాచారి, మునగాల అమరేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, పబ్బతి శేఖర్, కట్ట కృష్ణ, దుర్గయ్య, వెంకటేశం, శ్రీశైలం, ఉపేందర్‌రెడ్డి, పాపయ్య, గణేష్, వెంకటాచారి పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు



చౌటుప్పల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

భువనగిరి రూరల్ : రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పడమటి మాణిక్యం రెడ్డి అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా నాయకులు పడమటి జగన్‌మోహన్ రెడ్డి, వల్దాస్ రాజ్ కాళభైరవ, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బల్‌రాం, తాడూరి రాజ్‌కుమార్, వై.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ విమర్శించారు. మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అంబోజు ఆంజనేయులు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, నాయకులు మహేష్, సాయి, లోడి వెంకటయ్య, అశోక్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గాదె లింగారెడ్డి, ప్రభాకర్, జగన్మోహన్‌రెడ్డి, పిట్టల అశోక్, రాజు, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని వినతి

గుండాల : రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ జలకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కాలి శ్రీను, బీజేపీ మండల అధ్యక్షుడు రావుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్‌రెడ్డి, మధుకర్ రెడ్డి, సి.హెచ్.నాగయ్య, అంబదాస్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

బొమ్మలరామారం : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల తహసీల్దార్ శ్రీనివాస రావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీజేపి మండల ప్రధాన కార్యదర్శి బీమరి రాజు, మహేష్, రవిశంకర్, ఎల్లాగౌడ్, వ్యడ్డా సాయికుమార్ పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దారర్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు సుర్కంటి భూపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి మల్లేశం, జిల్లా ప్రధానకార్యదర్శి శివకుమార్, అసెంబ్లీకన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు గుండ్ల రాజు, పట్టణఅధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, నాయకులు బైరు వెంకటేశ్, ప్రభాకర్, దామోదర్‌రెడ్డి, కేసారం కృష్ణారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, నవీన్, రాకేశ్, చంద్రకాంత్, పవన్‌రెడ్డి, సాయి రెడ్డి, ఇంద్రవర్ధన్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు : రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మోత్కూరు తహసీల్దార్ రాంప్రసాద్‌కు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మోత్కూరు పట్టణ అధ్యక్షుడు నల్ల మాసిరెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధులు గౌరు శ్రీనివాస్, చేకూరి మల్లేష్, మరాటి అంజయ్య, ఆరె శ్రీను, కందుకూరి ప్రకాష్, ముత్తినేని తిరుమలేష్, యాకేష్, అన్నెపు సత్యనారాయణ, యాదిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు దోనూరి వీరారెడ్డి, కోడూరు బీరయ్య, దేవేందర్, భాస్కర్ నర్సింహ, నందగిరి జగత్‌కుమార్, జక్కర్తి భిక్షం, బూస శ్రీనివాస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వివేకానందుడి పుస్తకాలు అందజేత

రామన్నపేట : మండలంలోని దుబ్బాక ఉన్నత పాఠశాల విద్యార్థులకు యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానందుడి జీవితం–సందేశం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాట మహేందర్, పాలెం వెంకటేష్, నల్ల ఉదయ్‌కిరణ్, హరినాథ్, నల్ల భూమిక, పెండెం కిషోర్, రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ముదిరాజులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు పెంట నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 15నుంచి 20వ తేదీ వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బాలయ్య, ఇట్టబోయిన గోపాల్, జాంగిర్, భాస్కర్, ఇండ్ల వెంకటేష్, చిన్న కృష్ణ, నాగేష్, సాయి పాల్గొన్నారు.

కార్మిక డిమాండ్స్ డేను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : దేశవ్యాప్తంగా బుధవారం నిర్వహించనున్న కార్మిక డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న చేపట్టిన రిలే దీక్షలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి నాయకులు లక్ష్మి హేమలత కుష్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బీసీ కాలనీకి చెందిన భూమిని కొంతమంది పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ మంగళవారం ఆ కాలనీవాసులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు.

కాలువ పనులు పూర్తి చేయాలని వినతి

గుండాల : దేవాదుల కాల్వ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. తుర్కలశాపురం , వంగాల గ్రామాలకు దేవాదుల కాల్వ పనులు పూర్తి చేసి నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగు నీరు అందించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

ఆత్మకూరు(ఎం) : మెనూ పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ నిరంజన్‌వలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఆయన సందర్శించి హాస్టల్‌లోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ పద్మావతి, వార్డెన్ రాజాలుబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలో గల గౌస్‌నగర్‌కు చెందిన గడసందుల చంద్రయ్య(80) మృతిచెందాడు. మంగళవారం పీఏసీఎస్ తరపున మృతుడి కుటుంబానికి రూ.30వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మినర్సింహ రెడ్డి , సీఈఓ దంతూరి నర్సింహ, నల్లమాస రాములు, సయ్యద్ హనీఫ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాకలు చెందిన విద్యార్థులకు పీఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత పనుమటి మమతా నరేందర్ రెడ్డి మంగళవారం నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా రామకృష్ణారెడ్డి, రాజమల్లు, బాలనర్సింహ, నర్సింహ, పరమేష్, ఎల్లస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి ఆలయంలో సీనియర్ సివిల్ జడ్జి పూజలు



పూజలు చేస్తున్న జడ్జి మాధవీలత

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని యాదాద్రి భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మాధవీలత కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు గర్భాలయంలో స్వయంభూ, ప్రతిష్ఠా అలంకార మూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామిని దర్శించుకున్న జడ్జి మాధవిలతకు ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

గాదరి కిశోర్‌కుమార్‌పై అవాస్తవ ఆరోపణలు చేయడం తగదు

మోత్కూరు : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌పై అవాస్తవ ఆరోపణ చేయడం తగదని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకుబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లలో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత గాదరి కిషోర్ కుమార్‌దేనన్నారు. మోత్కూరు సింగిల్‌విండోను ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిపై నూతనంగా ఎన్నికైన చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్,రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేష్, వడ్డె శ్రీనివాస్, అష్రఫ్ జాని, నేర్లకంటి మత్స్యగిరి, శ్రీనివాస్, రమేష్, జంగ శివ తదితరులు పాల్గొన్నారు.